రాగం : తాళం : గానం :
రచన : కలగ కృష్ణమోహన్ సంగీతం : కె. రామాచారి

# 62. ఎదలో

ప॥ సరిగమ పదని స్వరాలే.... మదిపాడే

ఝనన ఝనన లయగతిలో తనువాడే

స్వరతాళ సంగమమీ గీతము

హృదయాల రవళించు సంగీతము ఆ..........

సదమ నిదమరిస ॥ సరిగమ ॥

చ॥1 ఎదలో మెదలు భావం రాసే మధుర గేయం

అలలై కదలు గానం పులకించేను లోకం

ఆ.... ససస । మమమ । దదద । నినిస । దపమా ॥ ఎదలో ॥

చ॥2 ఇది మానవతారాగం - స్నేహమనేదే తానం

ఇది మమతల చిరునాదం సమతేగా మనవేదం

యెద యెద పొదపొదలో సాగే ఆ..... సదమనిదమరిస ॥ ఎదలో ॥

చ॥3 స - సరాగడోలలై ఊగి రి - రాగమాలలై సాగి

గ - గొంతులన్ని శృతి చేసి మ - మనసులన్ని జతచేసి

ప - పదము పాడుతూ ద - దయాగుణముతో

ని - నీతి బాటలో సాగేమూ ॥ ఎదలో ॥

1. సరిస నిసని దనిద పదప మపమ గమగ రిగరిస

2. సాసరిస నీనిసని దాదనిద పాపదప

సా నీ దా పా సనిదపమగరిస